కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శుక్రవారం 14, జూన్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మహిళ అరెస్టు

3 లో

- 59 కేజీల ఎండు గంజాయి పట్టివేత...

## ఆగస్టు 15 నాటికి లక్షా ఇరవై వేల ఎకరాలకు

# గోదావరి నీళ్లు

- సీతారామ పేరిట రీ డిజైన్‌తో ప్రజాధనం దుర్వినియోగం
- ఎనిమిది వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరానికి నీరు ఇవ్వని గత బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఎన్కూర్ లింకు కెనాన్ కు రాజీవ్ కెనాల్ గా నామకరణం
- మంత్రులతో కలిసి సీతారామ ప్రాజెక్టుపై సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఇరిగేషన్ సెక్టార్ ను నాశనం చేసిన మాజీ సీఎం కేసీఆర్: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- 6 గంటల పాటు సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలన
- కెనాల్ వెంట 63 కిలోమీటర్లు ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఆగస్టు 15 నాటికి ఎన్కూరు లింకు కెనాల్ ను పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం గోదావరి నీళ్లను అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవిన్యూ మంత్రి మిగతా 2లో..



## ఆమె గాత్రానికి అవార్డులెన్నో...

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఇటీవలే స్వరమధురిమ కల్చరల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో రెండు రోజులపాటు ఖమ్మంలో నిర్వహించిన 32 మంది గాయకులతో 32 గంటల పాటు నిర్విరామగ 400కు పైగా పాటలు గీతాలాపన చేసి జీనియస్ బుక్ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ఫ్ రికార్డ్స్ , తెలుగు బుక్ఆఫ్ రికార్డ్స్‌లు అందుకున్న వంజా మాలతీ నాయుడుకు పలువురు మిగతా 2లో..



## కబ్జాల్లోని స్థలాలన్నీ పేదలకు పంచుతాం

- అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు మంజూరు చేస్తా
- ప్రజల చెంతకే మీ శీనన్న కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి

3 లో

## ఆశా వర్కర్స్‌కు పరీక్షల ఆలోచన విరమించుకోవాలి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈరోజు ఖమ్మంజిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ ధర్నా ను ఉద్దేశించి సీఐటీయూఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తుమ్మవిష్ణువర్ధన్ ,కళ్యాణం వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు పరీక్షలు నిర్వహించాలని ఆలోచించడం సరైనది కాదు అని, గత 15,20 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి ఆశలకు మిగతా 2లో..

## ఆగస్టు 15 నాటికి లక్షా ఇరవై వేల ఎకరాలకు

# గోదావరి నీళ్లు



(మొదటిపేజీ తరువాయి..)

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి వద్ద ఉన్న సీతారామ హెడ్ రెగ్యులేటరీ పనులను, అక్కడ ఉన్న వ్యూ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు. అక్కడి నుంచి సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌజ్– 1 వద్దకు చేరుకొని పంప్ హౌజ్ పనులను పరిశీలించిన అనంతరం పవర్ సప్లై ను ప్రారంభించారు. ఆ తర్వాత పంపు హౌజ్ –3 వద్దకు చేరుకొని ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేవలం రూ. 2654 కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు పెంచి గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. దశాబ్ద పాలనలో సీతారామ ప్రాజెక్టుపై ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా తాగునీరు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షలు చేశామన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమీక్షంచమన్నారు. సీతారామ ప్రాజెక్టు కు ఎన్ఎస్పిఎల్ కెనాల్ కు లింకు చేయడానికి 9 కిలోమీటర్లు ఉన్న ఎన్కూర్ లింక్ కెనాల్ ను పూర్తి చేయడానికి 72 కోట్లు రూపాయలు మంజూరి చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముందు ఈ పనులను సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వైరాకు వచ్చి శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పంప్స్ ట్రయల్ రన్ చేయడానికి కావలసిన పవర్ సప్లై కోసం నిధులు ఇచ్చామన్నారు. పంప్స్ ట్రయల్ రన్ ప్రాసెసింగ్ కొనసాగుతుందని చెప్పారు. ఎన్కూర్ లింకు కెనాల్ ను రాజీవ్ కెనాల్ గా నామకరణం చేస్తున్నట్టు వెల్లడించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌజ్ 1, 2, 3 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ పనులు తొందరలోనే మొదలు పెడతామని వెల్లడించారు

**ఇరిగేషన్ సెక్టార్ ను నాశనం చేసిన కేసీఆర్: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

ప్రణాళిక లేకుండా అనాలోచితంగా ఇరిగేషన్ సెక్టార్ను గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం కోలుకోలేని విధంగా ఆర్థికంగా చాలా నష్టం చేసిందని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టుకు 90 4000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కేవలం 93000 ఎకరాల కొత్త ఆయకట్టు మాత్రమే సాగులోకి తీసుకువచ్చిందని వివరించారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 27 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఎకరం కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 9000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒక ఎకరం కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వలేదన్నారు. గత బిహారీ సర్కార్ మొదలుపెట్టిన ఏ సాగునీటి ప్రాజెక్టులను 10 సంవత్సరాల పాలనలో పూర్తి చేయలేని అసమర్థత ప్రభుత్వమని విమర్శించారు. కొత్తగూడెం పినపాక భద్రాచలం నియోజకవర్గం హామీ ఇచ్చారు తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో సాగునీరు ఇవ్వడానికి ఇరిగేషన్ శాఖ ప్రణాళికను తయారు చేసుకొని ముందుకు పోతున్నదని వివరించారు. 2000 కోట్లతో పూర్తయి రాజీవ్ సాగర్ ను సరైన కారణం లేకుండా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వం పెంచడం వెనుక ఆంతర్యం ఏంటో ప్రజలకు అర్థం చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గోదావరి నది జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొచ్చి సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రీడిజన్ పేరిట తప్పుడు నిర్ణయం తీసుకొని రాష్ట్రానికి హార్దిక భారం మోపినప్పటికీ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు సీతారామ ప్రాజెక్టు పూర్తి కావడానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేంద్ర పర్యావరణ శాఖలో ఉన్న స్ట్రీలను తొలగించి పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తామన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదిక పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు రైతులకు మేలు జరిగే విధంగా భారీ మధ్య చిన్న తరహా సాగునీటి పెండింగ్ ప్రాజెక్టును ఖమ్మం జిల్లాలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆమె గాత్రానికి అవార్డులెన్నో...




(మొదటిపేజీ తరువాయి..)

అభినందనలు తెలుపుతూ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మాలతి నాయుడు మాట్లాడుతూ హైదరాబాద్ లో నిర్వహించిన త్యాగరాయ గాన సభ తో తన మొట్టమొదటి గాన ప్రస్థానం మొదలైందని ఆనాటి నుండి ఈనాటి వరకు వివిధ సంస్థల నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు మరియు పురస్కారాలు ప్రశంస పత్రాలు అందుకుందని తెలిపారు . విజయవాడ , గుంటూరు , ఒంగోలు , కరీంనగర్ , ఖమ్మం వీటితోపాటు మరికొన్ని జిల్లాలలో తన గాన స్వరాని వినిపించిందని అన్నారు . తన గాన స్వరానికి విశిష్ట స్పందన లభించిందని పేర్కొన్నారు . తనను ఒక గాయనిగా నిలబెట్టడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశా వర్కర్స్‌కు పరీక్షల ఆలోచన విరమించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

కొత్తగా పరీక్షలు నిర్వహించడం అనే ఆలోచన ఏ రకం గానూ ఆమోదయోగ్యం కాదని, ఇలాంటి ఆలోచనలు విటమి న్చుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రతి నెల రెండవ తారీఖున వస్తున్నటువంటి పారితోషకాలు కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 10,12 తేదీలైన పారితోషకాలు చెల్లించడం లేదు.అదేవిధంగా ఆశాలు ఎదుర్కొంటున్న ఫిక్స్ వేతనం,వివిధ పనుల పెండింగ్ బిల్లుల సమస్యను ఈ ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉంది. పారితోషకాలని అన్ని పనులకు అమలు చేయాల్సిన అవసరం ఉంది.ఇప్పటికీ బకాయి వున్న వివిధ రకాల పనుల బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.సబ్ సెంటర్ లలో ఆశాలకు డ్యూటీ లు వెయ్యకూడదని తదితర డిమాండ్లతో జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పి.రమ్య,పి.మోహన్ రావు,యూనియన్ జిల్లా కార్యదర్శి బి.అమల,నాయకులు పి.రమణ,రాణి,కమల,సమాదానం,సరోజిని,విజయ తదితరులు పాల్గొన్నారు.

## మాటూరుపేట ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మాటూరు పేట ఎంపీపీ ఎస్ పాఠశాలలో గురువారం ప్రధానోపాధ్యాయులు ఎస్.కె ఇబ్రహీం అధ్యక్షతన తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పోతినేని అరుణ చేతుల మీదుగా విద్యార్థినులకు ఏకరూప దుస్తులు అంద చేశారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులను, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని ఉద్దేశించి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ బడులలోనే చదివించాలని, పిల్లలందరినీ నమోదు చేసి పాఠశాలలను బలోపేతం చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, సంవత్సరానికి రెండు జతల ఉచిత ఏక రూప దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనము, రాగి జావా లాంటివి తదితర విద్యార్థుల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, విశాల వంతమైన పూర్తిగా వెలుతురు గల విద్యుదీకరణ గావించిన తరగతి గదిలోని విద్యార్థులకు ఆరోగ్యకరమైన బోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, అందరూ కూడా తమ వంతు కృషి చేస్తూ పిల్లలను ప్రైవేటు బడులకు వెళ్లకుండా మన ఊరి బడిలోనే పంపించి పిల్లల మరియు పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏ.పిసి అధ్యక్షురాలు పోతినేని అరుణ, ఉపాధ్యాయులు జంగం వీరయ్య, మన్నే నాగరాణి, సభ్యులు రాజకుమారి, కనకమ్మ, నాగలక్ష్మి, అరుణ, శివమ్మ, ఎస్తేరు, లక్ష్మి, తల్లిదండ్రులు, రాంబాబు, సౌజన్య, అక్కమ్మ, సంతోష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారి...



**సింగరేణి కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గాంధీనగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా సరస్వతి దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి మండల విద్యాశాఖ అధికారి డి జయరాజు పాల్గొని సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరించారు డి.జయరాజు మాట్లాడుతూ దాతలు ఇల్లెందుకు చెందిన అన్న చెల్లెలు. భూక్య రాహుల్ సుష్మ లను అభినందించారు. వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో 9.8 మండలంలో ఫస్ట్ ర్యాంక్ సాధించామని ఆయన అన్నారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను సన్మానించారు . ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం శారద ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాల్లోని స్థలాలన్నీ పేదలకు పంచుతాం

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి..వాటిని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని గురువారం పెద్దతండా, చిన్నతండా, వరంగల్ క్రాస్ రోడ్, జలగం నగర్ లలో నిర్వహించిన ప్రజల చెంతకే మీ శీనన్న కార్యక్రమాలకు హాజరయ్యారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడు తూ.. ఇంటి స్థలం సమస్య ఎవరికీ రానీయకుండా చూస్తామని అన్నారు. గృహ



నిర్మాణ శాఖ మంత్రి తానే కాబట్టి కొద్ది రోజుల్లోనే పాలేరు నియోజకవర్గ ంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా రాబోయే మూడేళ్లలో అర్హులందరికీ మంజూరు చేస్తామని అభయమిచ్చారు.

**మీ ఇంటి పెద్ద కొడుకుగా సమస్యలు తీరుస్తా..**

గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పేదోడి కష్టం తీర్చే ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని.. ప్రజల ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనం గోడు విన్నానని, ఆ సమస్యలకు నేరుగా పరిష్కారం చూపాలనే ప్రజల చెంతకు వెళుతున్నానని అన్నారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా ప్రభుత్వ ఫలాలు అందించే బాధ్యత చూస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలందరికీ లబ్ది కలిగేలా పాలన సాగుతోందని అన్నారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మహిళ అరెస్టు

- **59 కేజీల ఎండు గంజాయి పట్టివేత...**

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల కేంద్రంలో 59 కేజీల గంజాయిని గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు వివరాల్లోకి వెళితే గార్ల బయ్యారం సీఐ భూక్య రవికుమార్ గార్ల పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం సాయంత్రం గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ సిబ్బందితో కలిసి స్థానిక నెహ్రూ సెంటర్ లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రైల్వే స్టేషన్ వైపు నుండి ఒక మహిళ మూడు ట్రాలీ బ్యాగులు మరియు ఒక షోల్డర్ బ్యాగుతో నెహ్రూ సెంటర్ కు వస్తు సెంటర్ లో పోలీసులను చూసి వెనక్కి తిరిగి రైల్వే స్టేషన్ వైపు వెళుతుండటంతో అనుమానం వచ్చిన ఎస్ఐ జీనత్ కుమార్ సిబ్బందితో మహిళను అధీనంలోకి తీసుకొని ఆమె దగ్గర ఉన్న మూడు ట్రాలీ బ్యాగులను మరియు ఒక



షోల్డర్ పరిశీలిస్తే గోధుమ రంగు ప్లాస్టిక్ టేపుతో చుట్టబడిన 29 గంజాయి ప్యాకెట్లు మొత్తం 59 కేజీలు ఉండటంతో ఆమెను విచారించడం తో తన పేరు లిల్లీ మాలిక్ తండ్రి పేరు గుర్బీ మాలిక్ అని రాకేష్ బంక గ్రామం కర్చబడి ఒడిస్సా స్టేట్ అని చెప్పి ఒరిస్సా నుండి ముంబైకి గంజాయి రవాణా చేస్తూంటానని రైలులో పోలీసుల తనిఖీలు చూసి భయపడి గార్ల రైల్వే స్టేషన్ దిగి బయటకు వస్తుంటే బయట పోలీసులు చూసి భయపడి వెనక్కి తిరిగినట్టు తెలిపిందని ఆమె వద్దనుండి రెండు ఎరుపురంగు బ్యాగులు ఒకటి పైలెట్ ట్రాలీ బ్యాగు సెల్ ఫోను షోల్డర్ బ్యాగులను స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు, నిందితురాలిని పట్టుకోవడంలో చురుగ్గా పాల్గొన్న గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ ను పోలీస్ సిబ్బందిని అందరిని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ అడిషనల్ ఎస్పీ జే చెన్నయ్య డిఎస్పి ఎన్ తిరుపతిరావు గార్ల బయ్యారం సిఐ భూక్య రవికుమార్ గార్లు అభినందించారు, అనంతరం సీఐ రవికుమార్, ఎస్ఐ జీనత్ కుమార్ మాట్లాడుతూ యువకులు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు బానిసలు కావద్దని, మత్తు పదార్థాలు తీసుకోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని పెంచిన తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టొద్దని, ఒకవేళ ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకొని పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రవీందర్, పుష్ప, మంగీలాల్, మహమ్మద్ సిరాజ్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# పోక్సో కేసులోని నిందుతుడికి 20 ఏండ్ల జైలు శిక్ష

**రూ.55 వేలు జరిమానా**

**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందుతుడికి 20ఏళ్ల కఠిన కారాగార శిక్ష, 55 వేల రూపాయల జరిమానా విధిస్తూ 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి కె. ఉమాదేవి గురువారం తీర్పు వెలువరించా రు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం, చిమ్మపూడి గ్రామం, ఎస్సీ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ కంపాటి కార్తీక్ (20 సం,,) అదే గ్రామంలో ఉంటున్న 6 ఏళ్ల చిన్నారిపై కన్నేశాడు. 2023 మార్చి 5 న సాయంత్రం ఆటోలో ఇంటి నుండి ఎత్తుకెళ్లి ఆభంశుభం తెలియని బాలికపై అత్యాచారం చేశాడు. ఈ ఘటనపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో 2023 మార్చి 6 బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో క్రైమ్ నెంబర్ 54/2023. సెక్షన్ 366A,376 ఐపీసీ సెక్షన్ 5 రెడ్ విత్ 6 పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన రఘునాథపాలెం పోలీసులు విచారణ చేపట్టారు. దర్యాప్తులో నిందుతుడి పాత్ర వుండటంతో పకడ్బందిగా సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు రుజువు కావడంతో 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి గారు దోషి గా నిర్ధారించి 20 ఏళ్లు జైలు శిక్ష, 55 వేల రూపాయలు జరిమానా విధించారు. నిందుతులకు శిక్ష పడటంలో కీలకపాత్ర పోషించిన దర్యాప్తు అధికారి ఏసీపీ భస్వారెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎ.శంకర్, భరోసా లిగల్ అధికారి యం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ జి.రవి కిషోర్ ,కోర్ట్ లైజనింగ్ అధికారులు హెడ్ కానిస్టేబుళ్లు కె.శ్రీనివాసరావు, మోహన్ రావు,హొంగార్డు అయూబ్ లను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# మధిరలో వర్షానికి జలమయమైన ప్రధాన రహదారులు

- కొద్దిపాటి వర్షానికి నేలకొరిగిన పాత కరెంట్ ఐరన్ స్తంభాలు

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** గురువారం సాయంత్రం పడిన వర్షానికి మధిర పట్టణం లోని ప్రధాన రహదారులు అన్ని జలమయం తో నిండి వాహనదారులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. పట్టణంలో పలు ప్రాంతాలలో విద్యుత్ శాఖ సిమెంట్ స్తంభాలు ఉండవలసిన స్థలంలో ఐరన్ స్తంభాలు ఉండడం వలన తెలియపటి వర్షానికి నేలకు ఒరగడం జరిగింది. ఆ సమయంలో ప్రజలు ఎవరూ లేకపోవడం వలన పెను ప్రమాదం తప్పిందని ప్రజలు వాపోయారు. అదేవిధంగా స్తంభాలు వరగడం కరెంటు అంతరాయం ఏర్పడి ప్రజలు అంధకారంలో వర్షానికి ఇబ్బందులకు గురయ్యారు. పాత ఐరన్ స్తంభాల వల్ల ప్రమాదం ఉన్నప్పటికీ వాటి ప్లేస్ లో సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ కరెంటు సిబ్బంది నామామాత్రంగా కొన్నిటిని మార్చి మరి కొన్నిటిని వదిలేయడంతో ఇలాంటి ఇబ్బందులకు గురవుతున్నాయని పరిసర ప్రాంత ప్రజలు తెలియజేశారు. మధిర పట్టణానికి అండర్ డ్రైనేజీ సమస్య ఉండడంతో తెలియక పార్టీ వర్షానికి భారీ వర్షాలకు ప్రజలు వాహనదారులు ఇళ్లలోకి నీరు చేరి రోడ్లమీదకు మీరు చేరి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు ఇట్టి సమస్యను ఉన్నతాధికారులు సంబంధిత శాఖ మంత్రులు తక్షణమే పరిష్కరించి మధిర ప్రాంత ప్రజల కష్టాలను తొలగించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.







## గిరిజనుల స్మశాన వాటికకు రక్షణ కల్పించాలి

- స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మించాలి
- తెలంగాణ గిరిజన సంఘం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మంలో నివసిస్తున్న డాడీ గిరిజనుల స్మశాన వాటిక అక్రమణకు గురికాకుండా రెవెన్యూ అధికారులు రక్షణ కల్పించి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రతినిధి బృందం ప్రభుత్వానికి డిమాండ్ చేసింది. గురువారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ నాయక్ భూక్యా కృష్ణ నాయక్ డుంగ్రోత్ శంకర్ నాయక్, బిక్షం నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కుమార్, బాధవత్ శ్రీను, మున్నేరు వద్ద ఉన్న స్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటిక రక్షణ లేకపోవడంతో చుట్టుపక్కల ఆక్రమణకు గురి అవుతుందని వెంటనే రెవెన్యూ అధికారులు రక్షణ కల్పించాలని కోరారు. స్మశాన వాటిక మొత్తం సర్కారు తుమ్మతో నిండి ఉన్నదని చనిపోయిన శవాలను తీసుకెళ్లడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అధికార యంత్రాంగం చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేయాలని డిమాండ్ చేశారు. స్మశాన వాటిక పట్ల అధికారులు సానుకూలంగా స్పందించి బాగు చేసి గిరిజన అండగా ఉండాలని కోరారు. స్మశాన వాటిక ఎవరైనా ఆక్రమించాలని చూస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొంటారని వారు హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల జీతాలు పెంచాలి



**గుండాల, కెరటం న్యూస్ ప్రతినిధి:** గుండాల ఏరియా ఐఎఫ్టియు రెండో మహాసభ యాపల గడ్డలో పాయం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ఐఎఫ్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండుసార్లు అధికారంలో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. దీని మూలాన కార్మికులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిందన్నారు. గ్రామపంచా యతీ మిషన్ భగీరథ, భవన నిర్మాణం, ఆటో మోటార్ రంగం, కస్తూరిబా గాంధీ హమాలి, మధ్యాహ్న భోజనం ఆశ అంగన్వాడి కార్మికుల జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హమాలీ కార్మికులకు సమగ్రమైన వేతన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో 12 రంగాల కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీద కార్మికులు ఆశ పెట్టుకుని ఉన్నారని ఈ ఆశను వమ్ము చేయకుండా వెంటనే కార్మిక సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి, ఈసం శంకర్ ప్రారంభ ఉపన్యాసం చేశారు, కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాలని గతమంతా పోరాటాల చరిత్రేనని అన్నారు. కార్మిక పోరాటాలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. మీ మహాసభ లో కొమరంశాంతయ్య, మొక్కనరి, మర్రి నాగేష్, తాటిరవి, ఈసం నాగేష్ పునెం ప్రభాకర్, దశరథ్ ఆదినారాయణ, సనప సత్యం, గడ్డం నరేష్ తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎంకు సత్కారం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరం ఉప ముఖ్యమంత్రి ఫైనాన్స్ ఎనర్జీ & ప్లానింగ్ శాఖా మాత్యులు బట్టి విక్రమార్క మల్లు కు ఖమ్మం క్యాంప్ ఆఫీసులో వారి పెయింటింగ్ ఫోటో మెమెంటో ను టి ఎన్ జి ఓ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు హెల్త్ సూపర్వైజర్ జమ్మి జైపాల్ , డిఆర్ డిఎ సేర్ప్ ఐకేపీ ఉద్యోగ సంగ జిల్లా అధ్యక్షులు & పే బ్యాక్ టు సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ్ రావు, ఖమ్మం అదనపు డిఆర్ డిఓ ,ఎండి నూరుద్దిన్ , ఎస్టీఫ్ టీచర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు , టి ఎన్ జి ఓ జెడ్పీ ఉద్యోగ సంగ డి ఆర్ డి ఎ ఐడిఓసి అధ్యక్షులు ఏం రాజేష్ , రిషి గ్లోబల్ ఇనిస్టిట్యూట్ మేనేజర్ వరికుటి మోహన్ , సీనియర్ రిపోర్టర్ ఉళ్ళోజీ రమేష్ , వేంపల్లి విష్ణు , ఎస్ కె. నాగుల్ మీరా , నవీన్ , నాగార్జున తదితరులు మెమెంటోను బహుకరించటం జరిగినది.

## నీట్ యుజీ-2024 ఫలితాలపై కేంద్రం నిర్ణయం పై హర్షం




**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** నీట్ పరీక్షా లీకేజీ ఘటన పై కేంద్ర ప్రభుత్వ సమగ్ర విచారణ జరపీ బాధ్యులు పై కఠిన చర్యలు తీసుకొవాలని నీట్ అర్హతా సాధించిన విద్యార్థులు డిమాండ్ చేశారు. మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు,కేంద్ర ప్రభుత్వం దోషుల పై చర్యలకు అలసత్వం ప్రదర్శించ వద్దని డిమాండ్ చేస్తూ, ఖమ్మం నగరం ఎన్టీఆర్ సర్కిల్లో వద్ద గల డాక్టర్స్ మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. 1563 మంది గ్రేస్ మార్కుల విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహణను స్వాగతిస్తూ బాణాసంచ కాల్చి హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాన్ని స్వాగతిస్తూ సుప్రీంకోర్టు సమర్థించడంతోపాటు గ్రేస్ మార్కులు పొందిన 1563 మంది విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహిస్తూ, వారి స్కోర్ కార్డు రద్దు చేయాలని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం డాక్టర్స్ మెడికల్ అకాడమీ చైర్మన్, తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయల సతీష్ బాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర కోట 15శాతం రద్దుచేసి లోకల్ ఏరియా షరతులను మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి నిర్వహించే నీట్ పరీక్ష నిర్వహణ లో అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కొటపాటి సత్కారం



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ని ఈరోజు ఖమ్మంలోని వారి క్యాంపు ఆఫీస్ లో, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరమ్ ఖమ్మం జిల్లా, అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి వారికి మెమెంటోను బహూకరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో టిపిసిసి మెంబర్, వడ్డే నారాయణరావు, మరియు మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ర్యాంకర్ బొంతు భగత్‌ను అభినందించిన నున్నా నాగేశ్వరరావు

- ప్రజా వైద్యునిగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలి
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి :** జాతీయ మెడికల్ ప్రవేశ పరీక్ష (నీట్)లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 720 మార్కులకు 595 మార్కులు సాధించి వైద్య విద్యను అభ్యసించబోతున్న జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, మాజీ ఎంపీపీ బొంతు సమతల తనయుడు బొంతు భగత్ ను సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు శాలువా కప్పి, పూల బోకే ఇచ్చి ఘనంగా అభినందించారు. గురువారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నీట్ ర్యాంకర్ బొంతు భగత్ కు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలో బొంతు భగత్ ఎంబిబిఎస్ సీటు సాధించడం అభినందనీయం అన్నారు. తల్లిదండ్రుల స్ఫూర్తితో వైద్య విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఆశయాల సాధనకు ఘప్రజా వైద్యునిగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు తాల్లపల్లి కృష్ణ, వైరా పట్టణం, రూరల్, కొణిజర్ల మండలాల కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చెరుకుమల్లి కుటుంబరావు, పట్టణ నాయకులు చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, మల్లెంపాటి రామారావు, హరి వెంకటేశ్వరరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల రజిత, అనుమోలు రామారావు, రాచబంటి బత్తీరన్న, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మా నర్సింహారావు, సంక్రాంతి నరసయ్య, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, పారుపల్లి చంద్రశేఖర్ బాబు, షేక్ జమాల్ సాహెబ్, తోట కృష్ణవేణి, మాడపాటి రామారావు, షేక్ నాగుల్ పాషా, చిత్తారు మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రమాదేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:**మండల బిఆర్ఎస్ నాయకులు లంక శివ తల్లి రమాదేవి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా గురువారం స్వగ్రామం దుమ్ముగూడెంలో ఆమె దశ దిన కర్మలు నిర్వహించారు. ఈ దశదిన కర్మలకు పినపాక మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాలులు అర్పించారు ఈ సందర్భంగా ఆయనతోపాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నే సత్యనారాయణ మూర్తి పార్టీ సీనియర్ నాయకులు సాగి శ్రీనివాసరాజు పార్టీ మండల అధికారప్రతినిది జానిపాషా పార్టీ మండల సీనియర్ నాయకులు కొత్తూరు సీతారామరావు దామెర్ల శ్రీనివాసరావు. మోతుకురి శ్రీకాంత్. అల్లాడి వెంకట్ .జిలకర గంగరాజు. కొండపల్లి నరేంద్ర. జోగ బుజ్జి. జుంజురి జయసింహ. రాము తదితరులు పాల్గొన్నారు

## ఏజెన్సీ ప్రాంతంలో నైపుణ్యం గల క్రీడాకారులకు కొదవలేదు



- ప్రముఖ జర్నలిస్ట్ రాంబాబు

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ఏజెన్సీ ప్రాంతంలో నైపుణ్యం గల క్రీడాకారులకు కొదవలేదని క్రీడాకారులకు ప్రభుత్వం దాతలు సహాయ సహకారాలందిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించగల సత్తా ఉన్న క్రీడాకారులు అనేకమంది ఉన్నారని ప్రముఖ జర్నలిస్ట్ (సాక్షి) రాంబాబు అన్నారు గురువారం మండల పరిధిలోని అంజుబాక క్రీడా మైదానంలో జరిగిన ఐదు రోజుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా అయన పాల్గొనీ విజేతలకు బహుమతులు అందించారు. ఈ ఫైనల్ మ్యాచ్లో మొదటి బ్యాటింగ్ చేసిన మంగువాయిబాడవ జట్టు 10 ఓవర్లకి 88 పరుగులు సాధించగా 89 పరుగుల విజయలక్ష్యం తో బరిలోకి దిగిన రఘు లేవెన్ జట్టు.కేవలం 42 పరుగుల సాధించి ఓటమిపాలంది .ఈ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన జట్టుకు 25 వేల రూపాయల నగదు, షీల్డ్ అందించారు. రనర్స్ గా నిలిచిన రఘు 11 బండిరేవ్ జట్టుకు 10వేల రూపాయలు , షీల్డ్ అందించారు .ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల యువ నాయకులు తెల్లం హరికృష్ణ, తునికి కామేశ్వరరావు, నిర్వాహ కమిటీ సభ్యులు చరణ్, ముత్యాలరావు, చంద్రశేఖర్(చింటు )ఉబ్బ వెంకట్, రవి ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులకు నేలకోలిన శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ ధ్వజస్తంభం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గురువారం సాయంత్రం గార్ల మండలంలోని మర్రిగూడెం గ్రామ పంచాయతీలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధ్వజస్తంభం ఈదురు గాలులకు నేలకులింది, కాగా గత కొంతకాలమే క్రితమే దాతల ఆర్థిక సహాయంతో ఆలయ ప్రాకారాలు ఆలయ పునర్నిర్మాణం చేయించారు, గురువారం వచ్చిన ఈదురుగాలులకు ఒక్కసారిగా ఆలయ ధ్వజస్తంభం నేల కోలిందని స్థానికులు తెలుపుతున్నారు...

## అక్రమంగా తరలిస్తున్న పది క్వింటాల బియ్యాన్ని పట్టుకున్న దుమ్ముగూడెం పోలీసులు

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** అక్రమంగా తరలిస్తున్న పది క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు గురువారం పట్టుకున్నారు గురువారం ఉదయం చిన్న నల్లబెల్లి గ్రామ వద్ద దుమ్ముగూడెం పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఆటో లో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగ ఆ ఆటో నీ పోలీసులు తనిఖీ చేసారు అందులో 10క్వింటాలు రేషన్ బియ్యం ఉన్నట్టు గుర్తించిన పోలీసులు అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని,ఆటో ని స్వాధీనం చేసుకున్నారు బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులను వివరాలు తెలుసుకోగా గుడివాడ గంగాధర్ ( ఆటో డ్రైవర్,) కూటూరు గ్రామం కూనవరం మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ .సున్నం విజయ్ . కూటూరు గ్రామం కూనవరం మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ చెందినవారుగా తెలిసినట్లు పోలీసులు తెలిపారు వివిధ గ్రామాలలో తక్కువ ధరకి బియ్యాన్ని సేకరించిన చింతూరు మండలం చట్టి గ్రామానికీ చెందిన సాగర్ అనే వ్యక్తికి ఎక్కువ ధర కి అమ్ముతు న్నాట్లు పోలీస్ విచారణలో తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు అదుపులోకి తీసుకున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లైస్ డిపార్టమెంట్ అధికారులకు పోలీసులు అప్పగించారు.